


# అరవింద

రచన; కుమారి ఎం. రమణమ్మ

ఆ రోజు అరవింద ఇంట్లో ఏమీ తోచక తన స్నేహితురాలు రమ ఇంటికి వెళదామని బయలు దేరింది.

పోస్టుమేన్ ఎప్పుడు వచ్చేసి వెళ్ళిపోయేడో వీధి వరండాలో కవరు పడివుంది. అరవింద ఆత్రుతగా కవరు నుంచి లోనున్న లెటర్‌ని విప్పి చూసింది. సంతోషాన్ని పట్టలేక ఒక్కసారి ఎగిరి గంతువేసింది. ఆ సమయంలో ఆమె సంతోషాన్ని వర్ణించడం కొంచెం కష్టమే మరి. నెమళ్ళు పురివిప్పి నాట్యమాడినట్లు, వెన్నెలలు కురిసినట్లు, అరవిందాలు విచ్చుకున్నట్లు ఇంకా ఎన్నెన్నో... ఆమె మానసవీణ ఆనందంతో రాగాలాపన చేస్తున్నాది. ఆ సంతోషవార్తను తన కళ్ళను తానే నమ్మలేక చదివిన దానినే మరల మరల చదవడం మొదలు పెట్టింది. అలా లెక్కకు నాల్గు, అయిదుసార్లు చదివే వుంటుంది.

అబ్బ...తను ఎంత అదృష్టవంతురాలు. ఇంత అదృష్టం తన్ను వెతుక్కుంటూ వస్తుందని తను కలలో కూడా వూహించలేదు. ఈ వార్తకోసం తను ఎదురు చూడని క్షణంలేదు. ఇన్నాళ్ళకు తన నిరీక్షణకు ప్రతిఫలం లభించింది: తన అదృష్టాన్ని తల్చుకుంటూ ఎంతగానో మురిసి పోయింది.

అబ్బ...ఆరోజు...తను ఇంటర్వ్యూకి వెళ్ళినరోజు. ఎంతమంది కేండిడేట్స్ వచ్చేరని. అందరూ బి. ఏ., బి. కాం. డిగ్రీలున్న వాళ్ళే. అందరిలోనూ తక్కువ చదువున్నదాన్ని, డిగ్రీలేని దానిని నాకు వుద్యోగం వస్తుందా? అని నేనెంత భయపడ్డాను. వాళ్లందరినీ చూడగానే ఎంత నిరాశపడ్డాను. ఉన్నవి ఆ ఆఫీసులో నాలుగు ఖాళీ అయితే ఇంటర్వ్యూకి వచ్చినవాళ్ళు పాతిక మంది.

ఇంటినుంచి ఎంత వుత్సాహంగా వెళ్ళేనో అక్కడికెళ్ళేక అంత నీరు కారిపోయేను. అయినా ఇంటర్వ్యూలో వాళ్ళు అడిగిన వాటికి సమాధానం చెప్పటం తన విధి అనుకొని మళ్ళ అడిగినవాటి కన్నిటికి బెదురు లేకుండా సమాధానం ఇచ్చేసి ఇంటికొచ్చేసేను.

జరిగిన సంఘటనలన్ని నెమరు చేసుకుంటూ చాలా సేపు అక్కడే నిలబడిపోయింది అరవింద.

అంతమందిలో తనకు ఆ పోస్టురాదని పూర్తిగా దాని మీద ఆశ వదులుకుంది. అందుకే దాని గురించి ఎదురు చూడడం కూడా మానుకుంది.

ఈ కాలంలో వుద్యోగం సంపాదించాలంటే రెండే రెండు ఆయుధాలు...'ఫస్టు'రికమెండేషన్... సెక్స్ కర

షన్...ఈ రెండింటిలో ఏదో ఒకటి ప్రయోగించాలి. ఆ రెండూ తనకు లేవు. అందుచే ఆ వుద్యోగం తనకు రాదని మనసులో నిర్ధారణ చేసుకుంది అరవింద.

'అమ్మాయ్! నాకు వుద్యోగం వచ్చింది' అంటూ ఆ కాగితాన్ని అలాగే పట్టుకుని చిన్న పిల్లలా వంటింట్లోనికి పరుగెత్తింది అరవింద.

వంటింట్లో కూర తరుగుతున్న పార్వతమ్మ కూతురి వైపు చూచి నవ్వుతూ 'ఉద్యోగం వచ్చిందా? వారం రోజుల క్రితం నీవు ఇంటర్వ్యూకి వెళ్లేవు ఆ ఆఫీసేనా? ఊ ఎప్పుడు జాయిన్ అవమన్నారు?' ప్రశ్నల వర్షం కురిపించేసింది. కూతురు వుద్యోగంచేస్తే ఇంటిలోని ఆర్థిక ఇబ్బందులు కొంతవరకు పరిష్కారమవుతాయని ఆమె సంతోషంతో ఉక్కిరి బిక్కిరైపోతున్నాది.

'అవునమ్మా ఫస్టుతారీఖున వచ్చి జాయిన్ అవమని ఈ లెటర్ పంపేరు' అంది వుత్సాహంగా తనచేతిలోని కాగితాన్ని తల్లికి చూపుతూ.

'మరి...జీతం ఎంతిస్తారు?' కుతూహలాన్ని పట్టలేక అడిగేసింది.

'రమారమి అంతా కలిపి రెండొందలు రావచ్చు' నాన్నగారి జీతం మన ఇంటికే సరిపోవటం లేదు. తమ్ముడి చదువుకు ఎప్పుడూ అప్పు చేయవలసివస్తున్నాది. ఇకమీదటినుంచి ఆ బాధేమీ వుండదు. వాడి చదువు పూర్తయేవరకు నేను వుద్యోగం చేస్తాను.' తల్లి కళ్ళలోనికి సూటిగా చూస్తూ అంది ఆమె.

'ఏమిటో ఈ వయస్సులో నీకు లక్షణంగా పెళ్ళిచేసి అత్తవారింటికి పంపవలసింది పోయి నీచేత వుద్యోగం చేయించి ఆడపిల్ల సొమ్ము తినవలసివచ్చింది.' బాధగా నిట్టూర్చింది పార్వతమ్మ.

'అమ్మా! నువ్వలా బాధపడకు. ఇంటిలో పరిస్థితులు బాగా లేనప్పుడు వుద్యోగం చేయడంలో తప్పేమీలేదు. ఈ కాలంలో ఎంతమంది ఆడపిల్లలు వుద్యోగంచేసి తల్లి దండ్రులకు అండగా నిలవటంలేదు? ఈ వార్త రమకు చెప్పేసి వస్తానమ్మా' అనేసి హడావిడిగా తనగదిలోనికి వచ్చి టేబిల్ పై కవరును విసిరేసి రమ ఇంటికి వెళిపోయింది.

కూతురికి వుద్యోగంవచ్చిందని తెల్సి రావుగారు ఎంతగానో సంతోషించేరు.

'అక్కయ్యా! నీ జీతం అందగానే నాకో మంచి చీరకొని పెట్టవే' అంది చెల్లెలు గోముగా.

అరవిందకు వుద్యోగం వచ్చిందని తెల్సి కంగ్రాట్యులేషన్స్ చెపుతూ...నీవు గ్రాండుపార్టీ యియ్యకపోతే ఒప్పుకునేది లేదు అని పట్టుపట్టారు ఆమె ఫ్రెండ్సు రమ, సుజాత.

అరవింద తమ్ముడు రమేష్ మాత్రం తనేమీ కోరక మౌనంగా తన సంతోషాన్ని ముఖంలోనే ప్రస్ఫుటింప చేసేడు.

మరో నెలరోజులు అందంగా గడచి పోయేయి.

ఈ నెలరోజులలో అప్పుడే అరవింద వుద్యోగంలో చేరడం, ఒక జీతం అందుకోవడం కూడా జరిగిపోయేయి.

ఫస్టు తారీఖున సాయంత్రం జీతం అందుకోగానే ఆఫీసునుంచి సరాసరి బజారుకు వెళ్లిపోయి చెల్లెలకు మంచి వుల్ వాయిల్ చీర, జాకెట్, తల్లికో ఖరీదైన జాకెట్టు గుడ్డకొని తెచ్చింది అరవింద.

రమేష్ కాలేజీ ఫీజుకట్టేసి మిగిలిన డబ్బుతో వాడికి ఖరీదైనబట్టలు కుట్టించింది. తను కుట్టించిన బట్టలు కట్టుకుని ఎంతో సంతోషంగా క్లాస్ మేట్సుతో కల్సి రమేష్ కాలేజీకి వెళుతూ వుంటే ఆమె మనస్సెంతో సంబరపడిపోయింది.

రావుగార్కి ఇద్దరు కూతుర్లు. ఒక్కడే కొడుకు. పెద్దకూతురు అరవింద పి. యు. సి వరకు చదివి, టైపు హైయ్యర్ కూడా ప్యాసై ఇప్పుడు వుద్యోగం చేస్తున్నాది. రెండవకూతురు వనజ ఎనిమిదవక్లాసుతోనే చదువుకు స్వస్తి చెప్పేసి తల్లికి ఇంటి పనులలో సాయపడుతున్నాది. కొడుకు రమేష్ బి. యే. ఫస్టు ఇయర్ చదువుతున్నాడు.

రావుగారు తండ్రివైపునుంచీ ఏ ఆస్థి పాస్థులూ లేనప్పటికీ తన జీతం రాళ్ళతోనే మెల్లగా కాలాన్ని నెట్టుకొస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో మాత్రమే తెల్సున్నవారి దగ్గర డబ్బు అప్పుగా అడిగి తెస్తుంటారు.

* * * *

ఆ రోజు సాయంత్రం ఆఫీసునుంచి వచ్చి నీరసంగా కుర్చీలో కూలబడిపోయింది అరవింద. ఛీ! వెధవ బస్సులు వేళకువచ్చి చావవు. వచ్చినా ఖాళీలేదంటూ ఎక్కించడంకూడా మానేస్తారు. ఒక్కొక్కప్పుడు స్టాప్ లో ఆపడం కూడా మానేస్తారు. కాళ్లు నొప్పులు పుట్టేలా తనెంతసేపు నిలబడిందని. నాన్న ఆఫీసుకు, తమ్ముడి కాలేజికి దగ్గరగా వుంటుందని ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకున్నాము. పోనీ తన ఆఫీసుకు దగ్గరిగా ఇల్లు తీసుకుందామంటే నాన్నగారి ఆఫీసుకు, తమ్ముడి కాలేజికి చాలా దూరమైపోతుంది. అసలే నాన్నగారిఆరోగ్యం అంతంత మాత్రం. రోజూ బస్సులో అంతదూరం వెళ్లాలంటే మాటలా? లాభంలేదు. తమ్ముని చదువయేవరకూ తను

MAHENDRA

పంపులు-మోటారులు.

మీరు....

ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు మరియు మోటారులను

అమర్చండి.

''మహేంద్ర'' ఎలెక్ట్రిక్ మోటారులు మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు సింగిల్ ఫేస్, 3 ఫేస్, మోనోబ్లాక్స్ కప్లడ్ సెట్ మరియు బెల్ట్ పంపులు అన్ని సైజులలోనూ దొరుకును.

ఆంధ్ర ప్రభుత్వము వారిచే తక్కావి కంతులలో అంగీకరించ బడినది.

—— వివరములకు ——

ఫోన్: 30138. ఫారం: 35854.

MAHENDRA ENGINEERING WORKS,
PULIYAKULAM : : COIMBATORE-18

కొంచెం కష్టపడితే ఆ తర్వాత తను వుద్యోగం చేయక పోయినా ఫరవాలేదు. అంతవరకు తను ఈ బాధపడక తప్పదు.

అరవిందకు ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయింది. అలసటవలన తలనొప్పికూడా ప్రారంభమైంది.

కుర్చీలో తోటకూర కాడలా వేలాడిపోయిన అరవిందను చూసి పార్వతమ్మ మనస్సు చివుక్కుమంది.

'ఏం వుద్యోగాలో....పాడో....బస్సులో ఆఫీసుకు వెళ్ళివచ్చేసరికే అమ్మాయి చాలా నీరసపడిపోతున్నాది. ముఖం ఎలా వాడిపోయిందో' అనుకుంటూ వంటింట్లోనికి వెళ్లి కప్పులో కాఫీపోసి 'వనజా! అక్కయ్య కిచ్చిరా తల్లీ' అంటూ వనజచేతి కందించింది.

'ఆ రాణీగారిక్కి కాఫీకూడా నేనే అందించాలా? వచ్చి తీసుకోలేదూ? పాపం పెద్దకూతురు ఆఫీసునుంచి అలసిపోయివచ్చిందని బాధపడుతున్నావా? అవును నెల యేసరికి రెండొందలు తెస్తుందిగా. నాకు తలనొప్పిగా వున్నా అంతలా పట్టించుకోవు. పైగా దానిని ఒకదనైనా ముట్టకో నీయకుండా నాచేతే అన్ని పనులూ చేయిస్తూ వుంటావు. కన్నతల్లివి నీకన్న కూతుర్లమీదే నీ కింత పక్షపాతం. నాకు చదువు అబ్బలేదు గాని పోయిగా చదువుకుని నేనూ అక్కలా వుద్యోగం చేసుకుంటే ఈపాట్లు తప్పేవి. తన మనస్సులోని ఉద్రేకాన్నంతటిని బయటపెట్టి తల్లిని సాధించడం మొదలు పెట్టింది వనజ.

వనజా! మితిమీరి మాట్లాడుతున్నావు. చాలే వూరుకో నాకు అక్కయ్యెంతో, నువ్వూ అంతే. నాకలాంటి భేదంలేదు. అక్కయ్య వింటే బాధపడుతుంది వూరుకో. అంటూ గట్టిగా కసిరింది పార్వతమ్మ.

తల్లికి యేమీ సమాధానమివ్వకుండా మౌనంగా వచ్చి కాఫీ కప్పును అరవింద చేతికిచ్చి విసురుగా అక్కడి నుంచి వెళ్లిపోయింది వనజ.

రెండుగుటకల్లో కాఫీ త్రాగేసి మంచంమీద వాలిపోయింది అరవింద.

అవును. నేను ఆఫీసులో జాయిన్ అయినప్పటినుంచీ నాకు ఇంట్లో పనులు చేయడానికి వీలు చిక్కడంలేదు. అన్ని పనులూ వనజా, అమ్మా చేసుకుంటున్నారు. అయినా ఆఫీసులో తను మాత్రం కూర్చుని వచ్చేస్తున్నాదా? నెలరోజులు గాడిదచాకిరీ చేస్తేగాని జీతం చేతిలోనికి రాదు. మన ఇంటికోసమే కదా అక్కయ్య అంతకష్టపడి వుద్యోగానికెళ్ళివస్తున్నాది అని కొంచెమైనా దానికి ఆలోచనలేదు. బాధగా నిటూర్చింది అరవింద.

తనకు అన్నమాటలే పదే పదే మనస్సులో మెదలి అరవింద మనస్సు చివుక్కుమంది.

తను వుద్యోగం చేయడంవలన ఎన్ని బాధలు?

ఒకప్రక్క ఆర్థికంగా బాగు పడిపోతున్నామని బంధువులు, తెలుసున్నవాళ్లు ఒక్కటే ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. అన్ని పనులూ తననెత్తిమీదేపడి పోయేయని, నేనేదో సుఖపడిపోతున్నా నన్నట్లుగా ఇంట్లో చెల్లెలు ఒకటే సాధింపులు. ఆఫీసులో... మేనేజర్... వాడి బిహేవియర్ తల్చుకుంటే వాడిని పీక నులిపి చంపేయ్యాలన్న కసి.

'ఏమండీ! అరవిందగారూ! ఇది చాలా అర్జెంటు లెటర్. ఇది ముందు టైపుచేస్తారా' అంటూ తనమీద మీదకి వచ్చి వెకిలిగా నవ్వుతూ ఆమెచేతిలో వుంచేడు రాగితాల్ని.

చీటికీ మాటికీ ఏదో అర్జెంటు పనున్న వాడిలా తన సీటుదగ్గరకు వచ్చి ఈ లెటర్ టైపుచేస్తారా, ఇదిగో అది అర్జెంటు లెటర్: ట్రేలోవున్న లెటర్‌ను పైకితీసి తనచేతికిస్తాడు. ఇదొక పెద్ద న్యూసెన్సు అయిపోయింది తనకు. తను మాట్లాడకపోయినా ఏదోమాట కల్పించుకుని మాట్లాడుతూ వుంటాడు.

తనకు చిరాకూ, అసహ్యం ఒక్కసారిగా ముంచుకొచ్చేసేయి. కాస్త మేనర్స్ నేర్చుకోండి అని గట్టిగా చెప్పుదామనుకుంది కాని-

ఆఫీసులో అందరి దృష్టి వారిద్దరిమీదే నిలవడంతో మరేమీ చెప్పలేక 'అలాగేసార్' అనేసి టైపుచేయడంలో లీనమైపోయింది తను.

మరొక రోజు......

ఆ రోజు ఏవో టైపు చేయవలసిన అర్జెంటు లెటర్సు వుండి సాయంత్రం ఐదుదాటినా టైపుచేస్తూ ఆఫీసులోనే వుండిపోయింది తను.

ఆఫీసులో అందరూ వెళ్ళిపోయేరు. తను, మేనేజర్, ప్యూన్ మిగిలేరు అక్కడ.

అరవిందకు భయం గుండె వణకడం ప్రారంభించింది. కాని ధైర్యాన్ని కూడదీసుకుని చకాచకా టైపు చేయసాగింది.

మేనేజర్ తన సీటులో కూర్చుని తనను మింగేసేటట్లుగా చూస్తున్నాడు.

అది వంక గమనిస్తూనే గమనించనట్లుగా టైపు చేసుకుపోతున్నాది తను.

ఉన్నట్టుండి మీ ఇల్లెక్కడండి? తన సీటుదగ్గరకు వచ్చి కుతూహలంగా అడిగేడు మేనేజర్.

మా ఇల్లెక్కడైతే అతని కెందుకు? అని మనస్సులో చీదరించుకుని ఏదో సమాధానం చెప్పకపోతే బాగుండదని 'గవర్నర్ పేట' అంది అతని వైపు చూడకుండానే.

'అలాగా! చాలదూరమేనండి' అనేసి టైము ఆరు దాటింది. మిగతా లెటర్సు రేపు ఉదయంవచ్చి టైపు చెయ్యొచ్చులెండి, ఇంక మీరు వెళ్ళండి, అంటూ తను కొట్టి వుంచిన లెటర్స్‌ను తీసుకుని అతని సీటులోనికి వెళ్లిపోయేడు మేనేజర్.

బ్రతికేనురా భగవంతుడా అనుకుంటూ బయట పడింది తను.

మేనేజర్ తీరుచూస్తే ఎంతకైనా తెగిస్తాడేమోనని భయం పుట్టుకొచ్చింది. తనకు అతని ప్రవర్తన ఏ పరిణామానికి దారి తీస్తుందోనని ఒకటే ఆందోళన.

తల్లి భోజనానికి పిలవడంతో తన ఆలోచనలకు గుడ్ బై కొట్టేసి అక్కడినుంచి లేచింది అరవింద.

* * * *

మరుసటిరోజు సాయంత్రం అరవిందకు బస్సుదొరక లేదు. ఒక బస్సు ఆమె అల్లంత దూరం వుండగానే

ఎల్లప్పుడూ...మా స్పెషల్ క్వాలిటీ....

- మాచ్ లెస్-60's ఇంటర్ లాక్
- కూల్-అమెరికన్,
- బ్యూటి-ఇజిప్షియన్,

బనియన్లనే వాడండి.

POWER
REGD.
No. 230880:8.
TRADE MARK
PHONE: 810.
BANIANS

POWER HOSIERIES
DHARAPURAM ROAD
TIRUPUR-4(S.I)

స్టాపులో నుంచి వెళ్ళిపోయింది, మరొక బస్సు వచ్చినా స్టాపులో ఆపలేదు. ఆమె వెయిట్ చేస్తూ అప్పటికే ముప్పావుగంట దాటింది. ఇంక అక్కడ నిలబడడానికి ఓపిక లేక, బస్సుకోసం చూడ్డం లాభంలేదని ఉస్సూరుమంటూ నడవడం మొదలుపెట్టింది.

'అరవింద గారూ!'...'అరవింద గారూ!'...

తనను పేరుపెట్టి పిలవడంతో ఒక్కసారి వెనక్కి చూసింది అరవింద.

ఆమె వెనకే వస్తున్నాడు మేనేజర్.

అరవిందకు భయంతో గుండెల్లోనుంచి వణుకు ప్రారంభించింది. గొంతు తడారిపోయింది.

నెమ్మదిగా లేని ధైర్యాన్ని తెచ్చుకుని మళ్ళీ తన్ను కాదన్నట్లుగా నిరసనగా అతనివైపొకసారి చూసి మళ్ళీ ముందుకు సాగిపోయింది.

మళ్ళీ అరవిందను పిలవడం మొదలుపెట్టేడు,

కొంచెం చీకటి పడిందేమో రోడ్డుమీద జనసంచారం లేదు. అరవిందను చుట్టూ చూసింది. ఎక్కడా ఎవరు వచ్చినట్లనిపించలేదు, బ్రూట్. ఎంతకి తెగించాడు. ఇలాంటి సమయంలోనే వీడికి బుద్ధివచ్చే నాలుగు చీవాట్లేయ్యాలి అని మనస్సులో నిశ్చయించుకుని ఒకచోట నిల్చుండి పోయింది.

తను రావాలని అక్కడ నిలబడడం - మేనేజరు నవ్వుతూ ఆమె వైపు రావడం-అదే సమయానికి రావు గారు వీధి చివరనున్న కిరాణాకొట్టులో నుంచి బయటకు రావడం-దూరంనుంచి అరవిందను, ఆ వ్యక్తిని చూడ్డం అనుకోకుండా ఏకకాలంలో జరిగిపోయేయి.

అమ్మో నాన్న... నన్ను, అతన్ని చూసేడో ఏమిటో? ఛీ! అనుకోని సంఘటన। ఎంత దురదృష్టం-అనుకుంటూ మేనేజర్ పిలిచినా పలుకకుండా పరుగులాంటి నడకతో ఇంటిని చేరింది.

* * * *

'అరవిందా'.........

హాలులోని తండ్రి పిలుపు వినిపించి జంకుతూనే తండ్రిదగ్గరకు వచ్చింది అరవింద.

ఐదునిముషాలు గడచిన తర్వాత,

అతనెవరమ్మా, కొంచెం సౌమ్యంగానే అడిగేరు.

ఎవరు నాన్నా? బెరుగ్గా చూసింది తండ్రివైపు.

ఎవరంటావేమిటి? నిన్ను పిలుస్తూనే వెనుకగా నడచివస్తున్నాడే ఆ వ్యక్తి, అని కొంచెం సేపాగి అమ్మా! చూడు ఆఫీసులో పనిచేస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా మసలుకోవాలి, ఎంత తెలుసున్నవాళ్ళయినా సరే రోడ్డుమీద మాట్లాడకూడదు, ఆడపిల్లకు మచ్చ వచ్చిందంటే అది జీవితాంతం మాసిపోదు. నువ్వు ఇంకెప్పుడూ అలా రోడ్డుమీద ఎవరితోనూ మాట్లాడకు సన్నగా చీవాట్లేసేరు రావుగారు.

అరవింద తనవల్ల తప్పేమీలేదని అసలు విషయం చెప్పుదామనుకుంది, కాని తండ్రి ముఖం గంభీరంగా మారిపోవడంతో ఆమె నోటిలోని మాట పెదవులు దాటి పైకి రాలేకపోయింది.

అరవింద రావుగారి వైపుచూడలేక ఏవో తప్పుచేసిన దానిలా తలదించుకుని అక్కడినుంచి వెళ్ళిపోయింది.

ఆరాత్రి బెడ్ మీద వాలిందే కాని అరవిందకు నిద్ర పట్టలేదు. ఏవేవో ఆలోచనలు మనసులో ముసురుకుని ఆమెను ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్నాయి.

వారం రోజులక్రితం ప్రక్కింటి అమ్మలక్కలన్న మాటలు ఇంకా చెవులలో గింగురుమంటూనే వున్నాయి.

ఆఫీసులో ఇది, వాళ్ళ మేనేజరు ఒకటే మాటలట. ఆఫీసు స్టాఫంతా ఎప్పుడూ దీనివైపే చూస్తూ కూర్చుంటారట. మాఆయన నిన్న వాళ్ళ ఫ్రెండుని చూడ్డానికి వెళ్ళి అక్కడ దీని భాగోతం చూసేరుట. ఇంకా దీనికి పెళ్ళెందుకు? వీధి చావిట్లో కూర్చుని అమ్మలక్కలు ఒకటే గుసగుస లాడుకుంటున్నారు.

ఛీ! లేనిపోనివి కల్పించుకుని చెప్పడమే వీళ్ళ పని కాబోలు. ఇదిగో పులి అంటే అదిగో తోక అనేరకాలు. ఈ సమాజానికి చెప్పలే గాని కళ్ళులేవు, ఎదుటి వాడు బాగుపడుతూ వుంటే చూడలేక కళ్ళలో నిప్పులు పోసుకుంటుంది. ముందు వెనుకలు చూసుకోకుండా ఎంతటి మాటైనా ఎదుటివారు బాధపడతారని వూహించకుండా అనేస్తారు అని విసుక్కుంటూ ఇంకా కొంచెం వుంటే ఎంతటి ఘోరమైన వార్త వినవలసివస్తుందోనని అసహనంగా అక్కడినుంచి లోనికి వెళ్ళిపోయింది తను.

ఆడది వుద్యోగానికి వెళితే ఎన్ని సమస్యలు ఎదుర్కోవాలి! ఇప్పటికీ అమ్మలక్కలమాటలు తన హృదయానికి సూదుల్లా గుచ్చుకుంటున్నాయి.

ఇంటిలో చెల్లెలు సాధింపులు, బయట అమ్మలక్కల గుసగుసలు, ఆఫీసులో తన నొకవింత పశువులా చూసే గుమాస్తాలు-ఆడదానిని ఒక విలాస వస్తువుగా భావించే మేనర్లెస్ బ్రూటు మేనేజర్. ఒక్కొక్కటీ సినిమా రీళ్ళలా ఆమె మనస్సులో మెదలసాగేయి. దీనికి తోడు సాయంత్రం ఇంటిలో తండ్రి సన్నసన్నగా తనను చీవాట్లేయడం తనకి మనస్సుకు బాధనిపించింది, తను ఉద్యోగం చేసినన్నాళ్ళు తనకు సుఖంలేదు. తను ఇంటిలోని అందరి సుఖంకోసం ప్రాకులాడితే తనకు ఇలాంటి అవమానాలు తప్పవు. తను ఇంక ఆ బాధ భరించలేదు


# ★ సుధ ★

♦

రచన: శ్రీమతి ఆదిభట్లలక్ష్మి

(గత సంచిక తరువాయి)

♦



'ఏదో ఆలోచిస్తున్న సుబ్బారావుగారు, ఆ...నిజం... నే వెళ్ళొస్తా నువ్వూ సుధా కలసిరండి, అంతవరకూ నే వుండలేను అంటూ, మనవణ్ణి చూడాలనే ఆరాటంలో చెప్పువేసుకొని బయలుదేరారు నర్సింగ్ హోమ్‌కి.

'ఇల్లంతా కలయచూస్తూ ఏమో వెదుకుతూ, సుధా, ఎక్కడున్నావ్ అంటూ చుట్టూ తిరుగుతున్న మధుని చూసి, ఏమిటిరా ఏమైంది? అంది సుధ' శాత్రూం లోంచి వస్తూ.

'అక్కకి కొడుకు...అని' వాక్యం పూర్తిచేయకుండానే—

'అబ్బ ఎంత చల్లనిమాట చెప్పావురా, అంటూ వీపు మీద ఒక్కటిచరిచి, కూర్చో ఐదునిమిషాలు, నేనూ వస్తా అంటూ, వంట ఇంట్లోకి వెళ్ళి రెండు కప్పులు

---

ఆలోచనలతో అలసిపోయిన ఆమె ఏ అర్ధరాత్రికో నిద్రలోనికి జారుకుంది.

*    *    *    *

ఉదయాన్నే లేచి ఆఫీసుకు వెళ్ళడానికి హడావిడిగా తయారయే అరవింద ఆరోజు ఎవరితోనూ మాట్లాడకుండా మౌనంగా కుర్చీలో కూర్చుని నవల చదువుకుంటున్నాది.

అది గమనించిన రావుగారు 'ఏ మమ్మా! ఈరోజు ఆఫీసుకు సెలవుపెట్టేవా? అన్నారు అరవిందకు ఎదుటి కుర్చీలో కూర్చుంటూ.

లేదు. ఇంక వుద్యోగం చేయదలచుకోలేదు. రిజైనిచ్చేసేను. బాధతో ఆమె కంఠం వణికింది.

ఆ మాటకు నిశ్చేష్టులయ్యారు రావుగారు.

అప్పుడే గదిలోనుంచి వస్తున్న పార్వతమ్మ తెల్లబోయింది.

కాలేజీకి బయలుదేరుతున్న రమేష్ ఆశ్చర్యంతో వీధి గుమ్మందగ్గరే నిలబడి పోయేడు.

పోర్టికో తనకూ, మధుకూ, అని హాల్లోకి వచ్చిన సుధకి ఎదురుగా శ్రీధర్‌ని చూసి, ఒక్కసారి చకితమై మీరొచ్చారా అంటూ, తన కప్పు అతని కందించేసింది.

'ఊ—తొందరగా పదండి బాబుని చూద్దాం' అన్నాడు శ్రీధర్ సుధ వైపు చిలిపిగా చూస్తూ. ఈ మధ్య ఏదోవిధంగా సుధ, శ్రీధర్ కలియటంవల్ల క్రొత్తదనం సడలింది.

'శ్రీధర్ కూడా తమతో వస్తున్నాడంటే ఇంకా హుషారెక్కువయింది సుధకు'తొందరగా లోపలికివెళ్ళి ఎంతో అందంగా తయారయి, చక్కటి షిఫాన్ చీర కట్టుకుంది.

ముగ్గురూ ఇల్లు తాళంవేసికొని నర్సింగ్ హోమ్‌కి బయలుదేరారు.

ఒకరిప్రక్క ఒకరు నడుస్తూ ముందుకు వెళుతున్నారు, రోడ్డుక్రాస్ చెయ్యటంతో శ్రీధర్ సుధకు ప్రక్కగా వచ్చేశాడు. తనకి మరీ అంత దగ్గరగా శ్రీధర్ రావటం సుధకి ముచ్చెమటలూ పోసాగాయి.

'మీరిద్దరూ నడుస్తూ వుండండి', ఒక్క ఇంజక్షన్స్ కొనుక్కొస్తా, అంటూ ఎదురుగా వున్న మెడికల్ స్టోర్‌లో దూరాడు.

ఇద్దరూ మౌనంగా నడుస్తున్నారు.

'శ్రీధర్ చిలిపిగా చూసాడు క్రీగంట సుధ వైపు'

అతను తననే చూస్తున్నాడని గుర్తించిన సుధ, ఏమిటీ ఇతని ఉద్దేశం, అనుకొంది. వెంటనే 'మరి నీ ఉద్దేశం ఏమిటో' అంతరాత్మ వేసిన ప్రశ్నకు సిగ్గుపడి చిన్నగా నవ్వుకొంది తనలో తనే.

'ఏమిటో చెప్పకుండానే నవ్వేసుకొంటు, అదేమిటో మాకూ చెప్పండి సంతోషిస్తా' అన్నాడు అతి రహస్యం చెపుతున్నట్టు.